క్లుప్తంగా

రైతు సంక్షేమానికి పెద్దపీట

భువనగిరిటౌన్ : రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కునుకుంట్ల రేఖ అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహ పలువురు నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల, దాచారం గ్రామాల్లోని వృద్ధులకు రాజమాత ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్ రెడ్డి, సభ్యులు వెంకట్‌నారాయణరెడ్డి, సామ్రాట్, జవ్వాజి వేణు, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రావ్య మృతికి కారణమైన వారిని శిక్షించాలి

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని అంబేద్కర్ లా కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న ఇస్లావత్ శ్రావ్య అనుమానాస్పద మృతికి కారణమైన వారిని శిక్షించాలని ఆల్ ఇండియాలో లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను ఖండించాలన్నారు. కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదూవ సోమయ్య, తడక మోహన్, పాల్వంచ జగతయ్య, సహాయ కార్యదర్శి బొల్లెపెల్లి కుమార్, సీసా శ్రీనివాస్, చింతల రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు కిషన్, నేహాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం కోరారు. చౌటుప్పల్ పట్టణంలో డిసెంబర్ 15న జరిగే సీపీఎం బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం పట్టణంలోని సుందరయ్య కాలనీలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, నాయకులు ఎండీ తహేరా, తాటి సావిత్రమ్మ, మమత, నాగమ్మ, అనసూర్య, భవానీ తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలింపు అడ్డగింత

మోటకొండూర్ : మండలంలోని రాయికుంట పల్లి గ్రామ చెరువు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గురువారం అర్ధరాత్రి మట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. చెరువు ఇరిగేషన్ పర్మిషన్ ఉందని, సికింద్రనగర్ నుంచి చాడ వరకు 2కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కాంట్రాక్టర్ శ్రావణ్‌కుమార్ గ్రామస్తులకు తెలిపారు. తాను కొనుగోలు చేసిన పట్టా భూమిలోని హద్దురాళ్లను తొలగించి రోడ్డు చేశారని సదరు వ్యక్తులతో రైతు చిర్ర రవీందర్ వాగ్వాదానికి దిగారు. దీంతో వాహనాలను నిలిపివేయగా ఇరిగేషన్ డీఈ, ఏఈలకు ఫోన్ చేయగా పర్మిషన్లు ఎవరికీ ఇవ్వలేదని తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

విద్యార్థులకు అభినందన

చౌటుప్పల్ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం రఘుపతిపేటలో ఈనెల 27, 28తేదీలలో మల్లఖంబ్ అంతర్‌జిల్లా క్రీడాకారుల ఎంపికలో పట్టణ కేంద్రానికి చెందిన ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు అండర్‌-14, అండర్‌-17, అండర్‌-19 విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, పీఈటీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్‌జీఎఫ్ మండల అధ్యక్షుడు బిక్కు, కోచ్‌లు గోపాల్, మహేష్, కిరణ్, సుమతి, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. బీజేపీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుంచి 5వరకు చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బల ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, పొడుగు వెంకటేశం, ఎర్కల వాసుదేవ్, గజెల్లి మధు, రవీందర్, లోడి వెంకటయ్య, రమేష్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఆలేరురూరల్ : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భోగ శ్రీనివాస్, కామిటికారి కృష్ణ, అర్చన, సందీప్, శ్రీకాంత్, కిషోర్, అమరేందర్, నరసింహా, శంకర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై 'ఇదేం భోజనం' శీర్షికన శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. భువనగిరి మండలంలోని బొల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జెడ్పీ సీఈఓ శోభారాణి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయేందర్, ఎంపీఓ దినాకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అధికారులు తనిఖీ చేశారు. మోత్కూరు సివిల్ సప్‌లై గోదాం, మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.వీరారెడ్డి, సివిల్ సప్‌లై జిల్లా మేనేజర్ జగదీష్‌లు వేర్వేరుగా తనిఖీ చేశారు. గోదాంలో పాఠశాలలకు సరఫరా చేసిన బియ్యం, మోత్కూరు జెడ్పీ పాఠశాలలో నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బి.యాదయ్య, సివిల్ సప్‌లై మేనేజర్ జగదీష్, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ డి.బాలాజీ, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డిని మధ్యాహ్న భోజనం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.వీరారెడ్డి పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడు, వంట ఏజెన్సీ వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.



భువనగిరి: బొల్లేపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జెడ్పీ సీఈఓ శోభారాణి

స్టోర్ రూమ్‌లో వంట సామాగ్రిని పరిశీలించారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలను డీపీఓ సునంద, జిల్లా పౌరసరఫరాల అధికారిణి వనజాత, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, ఎంఈఓ పి. ప్రభాకర్, మండల వైద్యాధికారిణి శ్రీవాణి, సివిల్‌సప్‌లై డీటీ బాలమణి, ఎంఆర్‌ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఎంపీఓ మాజిద్‌ల బృందం తనిఖీ చేశారు. కాగా బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉన్న బియ్యాన్ని పరిశీలించగా తుట్టెలు కట్టి ఉండడంతో వెంటనే బియ్యాన్ని మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, రమాదేవి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చందేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను శుక్రవారం తహసీల్దార్ శాంతిలాల్



భూదాన్‌పోచంపల్లి : జెడ్పీ బాలికల హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం చేస్తున్న అధికారులు

పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూమండ్ల భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం తహసిల్దార్ జలకుమారి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం తహసీల్దార్ వి. రవికుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు కొత్త మహదేవరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పాముకుంట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తహసీల్దార్ దామోదర్, ఎంఈఓ రమేష్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటశాలను, వంట సామగ్రిని, వండిన అన్నం, కూరగాయలను పరిశీలించారు. వారి వెంట హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.



మోత్కూరు: జెడ్పీ హెచ్‌ఎస్ స్టోర్ రూమ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి



మోటకొండూర్: చందేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్



గుండాల : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ జాలకుమారి

ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

రామన్నపేట : ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డయాలసిస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డయాలసిస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ చిన్నానాయక్ సూపరిండెంట్ ఈశ్వర్, వైద్యులు బి.వీరన్న, ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్‌ఖాదర్, జనరల్‌మేనేజర్ అనిల్‌కుమార్‌శెట్టి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 85మంది లబ్ధిదారులకు మంజూరైన 23లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్, నలుగురికి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి, నాయకులు పున్న రమేష్, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ గౌడ్, ఎండీ రెహాన్, మదూరి జ్యోతి, అప్పం లక్ష్మీనర్సు, ఏనుగు వెంకట్‌రెడ్డి, జమీరొద్దిన్, జెల్ల వెంకటేశం, అక్రం, సాయికుమార్, గంపల రామచంద్రారెడ్డి, బత్తుల నవీన్‌కుమార్, శేఖర్, నర్సిరెడ్డి, మల్లేశం, అంజిరెడ్డి, ఖరీం, సైదులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు పుష్పాలతో స్వామివారికి సామూహిక అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి 18 మెట్ల మహాపడి పూజా కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తసమాజం ప్రతినిధులు రాపోలు రాంచంద్రం, మెరుగు గోపాల్‌యాదవ్, ఎన్నం శివకుమార్, భారత లవకుమార్, బొడిగె బాబు, రేపాక జగన్, గంగపురం వెంకటేశ్, దొంత సుదర్శన్, తండ వెంకటేశం, బొడిగె లింగం, రచ్చ రామకృష్ణ, కొట్టం కరుణాకర్‌రెడ్డి, కీర్తి సంజీవ, శ్రీనివాస్, గణేశ్, బాలనర్సింహా, రాపోలు శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



లక్ష పుష్పార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు

సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని రామాజీపేట మధిర గ్రామమైన అహ్మద్‌నగర్‌లో శుక్రవారం మాలల సింహాగర్జన పోస్టర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దొంత సత్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహాగర్జనకు అధిక సంఖ్యలో మాలలు తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గ్రామ అధ్యక్షుడు మంచాల కిష్టయ్య, శ్రీలత, సత్తయ్య, నర్సయ్య, నర్సింహులు, ప్రవీణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని కొత్త గుండ్లపల్లిలో ఉన్న తోపుగాని చెరువు వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 90కి పైగా చెరువులను నింపామన్నారు. ప్రజా పాలనలో రైతులతో పాటు అన్నివర్గాల ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్, కోఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం

యాదగిరిగుట్ట రూరల్: వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెరుగుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని సైదాపురం గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి వారి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన వనభోజన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భోజనాలను వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్‌లు బబ్బూరి శ్రీధర్ మౌనిక, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, దుంబాల వెంకట్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.



తోపుగాని చెరువు వద్ద పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



మోత్కూరు : సత్యనారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొన్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీ బజార్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి పారునంది సూరిబాబుశర్మ, పట్టణ, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షులు పోచం భిక్షపతి, మహేశ్వరం వెంకటేశ్వర్లు, గుండు ప్రసాద్, పోచం కన్నయ్య, గంగుల రాములు, నల్ల యాదగిరి, తాటి లక్ష్మణ్, జిల్లా రవీందర్, మంచె గోవర్ధన్, మసురం కృష్ణయ్య, పెండెం రాజారామ్, అంబదాస్, జెల్లి సోమయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో కార్తీకమాసం స్వాతినక్షత్రంను పురస్కరించుకొని ఆలయ గిరి ప్రదక్షిణను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మూలవిరాట్టులకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు జైశ్రీమన్నారాణ నామస్మరణతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహా చార్యులు భక్తులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ లవనం ఉపేందర్ అర్చకులు కూండూరు నాగ సీతారామశాస్త్రి, గోపిచార్యులు మఠం శశిధర్, రుద్రాల గోపాల్, కోట సుధాకర్, సిందం లింగయ్య, సాల్వేరు లింగం పాల్గొన్నారు.



రామన్నపేట : మునిపంపుల శివాలయంలో..

విద్యార్థుల క్షేత్ర పర్యటన

భువనగిరి : వనదర్శిని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా ఫారెస్టు రేంజ్ ఆఫీసర్స్, నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం, విజ్ఞాన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు శుక్రవారం నరసింహ, ఆంజనేయ అరణ్యాలను సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు విద్యార్థులకు అటవీ ప్రాధాన్యత, హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో వైటిడీపీ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ నజీయా, ప్రిన్సిపల్ చంద్రమౌళి, సరగడ కరుణ్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం సాకారం

యాదగిరిగుట్ట: కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. దీక్ష దివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్‌బాబా, పేరబోయిన సత్యనారాయణ, మాటూరి బాలయ్య, కొన్యాల నర్సింహారెడ్డి, ర్యాకల రాజు, గడ్డం చంద్రం, బండి వాసు, యాకూబ్, దావూద్, కాంటేకార్ పవన్, గ్యాదపాక క్రాంతి కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శివభక్త మార్కండేయస్వామి దేవాలయంలో శుక్రవారం పార్వతీపరమేశ్వరస్వామి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతిపూజ, స్వస్తివచనం, ధ్వజారోహణం, రుద్రహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోశిక నర్సింహ, ఉపాధ్యక్షుడు బడుగు సుజాతనర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావనాఋషి, సుంచు రాజు, వనం హరికృష్ణ, గోశిక పూర్ణచందర్, పురుషోత్తం, రుద్ర యాదగిరి, రామకృష్ణ, శ్రీలత రఘునాథ్, గోశిక ధనుంజయ్య, లలిత, బత్తుల యశ్వంత్, అర్చకులు గంజి నరసింహులు, అనంతరామకిరీటి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

చౌటుప్పల్ రూరల్: గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సీడీపీఓ వెంకటరమణ అన్నారు. మండలంలోని కొయ్యలగూడెం సెక్టార్ పరిధి అంగన్‌వాడీ టీచర్ల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. సమావేశంలో ఎసీడీపీఓ సమీరా, సూపర్‌వైజర్ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు జెల్ల సులోచన, మంగమ్మ, జ్యోతి, జంగమ్మ, అనురాధ, రాములమ్మ, సరస్వతి, ప్రమీల, జయ, శైలజ, అమృత, మాధవి, హంస, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

యాదగిరిగుట్ట: విద్యాలయాలు, వసతి గృహాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిరసనగా హైదరాబాద్‌లోని దామోదరం సంక్షేమ భవన్ వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం స్థానిక బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, నాయకులు సురేష్, కర్రె శ్యాం, బుచ్చిబాబు తదితరులున్నారు.

ఆలేరురూరల్ : హైదరాబాద్‌లోని దామోదర సంక్షేమ భవన్ వద్ద శుక్రవారం బీజేపీ తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా స్థానిక బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, నాయకులు కృష్ణ, బందెల సుభాష్, తునికి దశరథ, ఐడియా శ్రీనివాస్, నరేందర్, సందీప్, కిషన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం బీజేపీ తలపెట్టిన ధర్నాకు తరలి వెళ్లకుండా మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో బీజేపీ మండలఅధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, బీజేవైఎం జిల్లాకార్యదర్శి అక్కెనపల్లి సైదులు ఉన్నారు.

వలిగొండ : విద్యాలయాలు, వసతిగృహాల్లో జరుగుతున్న జరుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం బీజేపీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా స్థానిక బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి స్థానిక బీజేపీ నాయకులు తరలివెళ్లకుండా శుక్రవారం ముందస్తు అరెస్టులు నిర్వహించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు తండ కృష్ణ, పీసరి తిరుమల రెడ్డి, అనంతుల పాండురంగారెడ్డి, ఆలేటి నాగరాజు, భూమండ్ల సతీష్, శనిగరం ప్రదీప్, బాల్ద నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): హైదరాబాద్‌లో శుక్రవారం బీజేపీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా స్థానిక బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఉన్నారు.



యాదగిరిగుట్ట: అరెస్టయిన బీజేపీ నాయకులు

విద్యార్థులకు సన్మానం

భువనగిరి : సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జీకే పోటీ పరీక్షల్లో పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌కు చెందిన సిరిచందన పాల్గొని జోన్ స్థాయిలో మొదటి ర్యాంకు అంతర్జాతీయ స్థాయిలో 39వ ర్యాంకు సాధించింది. శుక్రవారం పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో సిరిచందనతో పాటు వివిధ ర్యాంకుల సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలత పాల్గొన్నారు.

పూల రవీందర్‌ను గెలిపించాలి

భువనగిరి : ఉమ్మడి నల్లగొండ – వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను గెలిపించాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మట్టపల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం పూల రవీందర్ కృషి చేశాడన్నారు. పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన జీఓలను గత ప్రభుత్వాన్ని ఒప్పించి తీసుకురావడంతో రవీందర్ పాత్ర కీలంగా ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహధ్యక్షుడు భూపతి శ్రీనివాస్‌గౌడ్. జిల్లా అధ్యక్షుడు గడ్డం మాదవరెడ్డి, డి సైదులు తదితరులు పాల్గొన్నారు.


క్రీడలతో మానసిక ఉల్లాసం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

ఆలేరురూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో అండర్‌-14 ఫుట్ బాల్ బాల, బాలికల ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఎంపికలో 180మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు జిల్లా క్రీడల కార్యదర్శి బెజ్జ బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కె.లక్ష్మి, గడసంతల మధుసూదన్, హెచ్‌ఎం మంజుల, పూల నాగయ్య, జోసెఫ్, చంద్రశేఖర్, వసంత, నాగరాజు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాధవిలత

భువనగిరి: మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో ఉన్న సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని శుక్రవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత సందర్శించారు. ఆశ్రమంలో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు ఎంఏ మజీద్, న్యాయవాదులు మొగులయ్య, స్వామి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి లత సందర్శించారు. అనంతరం వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మజీద్, మొగులయ్య, నోముల స్వామి, సత్తయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి : కలెక్టర్

భువనగిరి : విద్యార్థినులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో సమకూర్చిన సైకిళ్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. విద్యారంగా అభివృద్ధికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షుడు హరిప్రియ నర్సింహరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ బాబు, డిప్యూటీ గవర్నర్ నర్సింహ యాదవ్, అసిస్టెంట్ గవర్నర్ వెంకట్‌రెడ్డి,దేవేంద్రాచారి, శెట్టి బాలయ్య యాదవ్, జగన్మోహన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



విద్యార్థినులకు సైకిళ్లు బహూకరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

సంక్షిప్త సమాచారం

ఎస్సీ వర్గీకరణ అమలుపై స్పష్టత ఇవ్వాలి

అడ్డగూడూర్: ఎస్సీ వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో–ఆర్డినేటర్ బోడ సునీల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సురారం రాజు, అధికార ప్రతినిధిగా పనుమటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా బాలేంల నరేష్, ఉపాధ్యక్షులుగా జానీ, కార్యదర్శిగా జిల్లా రాకేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నల్ల చంద్రస్వామి, యదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దేశపాక యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు బీఆర్‌ఎస్ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎండీ సలీం, దేశపాక సైదులు, పాలేర్ల మహేష్ , వేణు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలానికి చెందిన నూకం రాంచరణ్‌కు మంజూరైన రూ.2.5లక్షల విలువ గల ఎల్‌ఓసీని శుక్రవారం ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల లింగస్వామి, జైపాల్‌రెడ్డి, మందుగుల బాలకృష్ణ, కొన్‌రెడ్డి నర్సింహ పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

చౌటుప్పల్ : సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చగోని గాలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటేష్, ఆర్.అంజయ్య, పాండు, రాములు, నర్సింహ్మ, సుధాకర్, బుచ్చయ్య, పాపయ్య పాల్గొన్నారు.

ఘనంగా రైతు పండుగ

మోత్కూరు : ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మోత్కూరు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పేలపూడి వెంకటేశ్వర్లు, సీఈఓ కె.వరలక్ష్మి, డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, రైతులు అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, పేలపూడి మధు, మలిపెద్ది మల్లారెడ్డి పాల్గొన్నారు.

పూర్వ వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

మోత్కూరు : పూర్వ వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వీఆర్‌ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు గండిపల్లి మౌనిక, బత్తిని మమత, స్వామి, నర్సింహ, చరణ్‌రాజ్, ఈదుల బాలస్వామి, కొండ్ర నర్సింహ పాల్గొన్నారు.

వసతి గృహం పరిశీలన

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలిక వసతిగృహాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు నరసింహ, దోనకొండ రాములు, ఎండీ మాక్సూద్ తదితరులు ఉన్నారు.